# సుందరకాండము-విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | హనుమంతుడు - సముద్రమును లంఘించుట | 2 |
| 2. | సముద్రుఁడు హనుమంతునకు ఆతిథ్యము గావింపుమని మైనాకుని కోరుట. | 3 |
| 3. | మైనాకుని రాక. | 4 |
| 4. | "సురస" అను నాగమాత హనుమంతుని పరీక్షించుట. | 5 |
| 5. | హనుమంతుఁడు సింహికను నిగ్రహించుట. | 5 |
| 6. | సముద్ర తరణము. | 6 |
| 7. | లంకాపుర వర్ణనము. | 7 |
| 8. | సాయంసంధ్య - సందె చీకటి-తోచిన చుక్కలు వర్ణనము. | 8 |
| 9. | చంద్రోదయ వర్ణనము. | 9 |
| 10. | హనుమంతుఁడు లంకిణిని భంగపరచుట. | 10 |
| 11. | లంకిణి నాడు అజుఁడన్న మాటలను స్మరించుట. | 11 |
| 12. | హనుమ లంకలో - ప్రవేశించుట. | ,, |
| 13. | లంకలో హనుమ సీతాన్వేషణము గావించుట. | 12 |
| 14. | రావణుని - రాజభవనము | 14 |
| 15. | రావణుని - అంతఃపురము | 15 |
| 16. | హనుమంతుఁడు మండోదరిని గాంచి "సీత"గా భావించుట. | ,, |
| 17. | నిద్రాపరవశులయిన స్త్రీలను గాంచుట పాపంబగునేమో అని హనుమంతుడు చింతించుట. | 16 |
| 18. | హనుమంతుఁడు రావణుని గాంచుట. | ,, |
| 19. | సీతను గానక హనుమంతుఁడు చింతించుట | 17 |
| 20. | ఆంజనేయుఁడు అశోకవనమును గాంచుట. | 18 |
| 21. | చైత్య ప్రాసాదము. | 19 |
| 22. | హనుమంతుఁడు సీతను గాంచుట. | 20 |
| 23. | సీత పరిస్థితిని గాంచి పవననందనుఁడు పరితాపమునందుట. | 24 |

24. సీతకు కావలిగా రావణుఁడు నియోగించిన విరూప రాక్షసాంగనలు 22

25. రావణుఁడు గాంచిన స్వప్నము. 23

26. రావణుఁడు సీతను జూడవచ్చుట 24

27. రావణుని రాక గాంచి సీత భయమందుట. ,,

28. రావణుఁడు సీతతో ఆడిన మాటలు. 25

29 సీత రావణుని తిరస్కరించుచు ఆడిన మాటలు. 27

30. రావణుఁడు కోపావేశమున సీతను జంపబోవ మండోదరి వారించుట. 30

31. రావణుఁడు సీతను భయపెట్టుట. 31

32. సీతకు కావలిగా నున్న రాక్షసకాంతలతో రావణుఁ డాడిన మాటలు. 32

33. హనుమంతుడు కోపము పట్టలేక అదృశ్య రూపమున రావణుని చఱచుట. రావణుడు మరలిపోవుట. 32

34. రావణుని ఆజ్ఞగొని రాక్షస స్త్రీలు సీతను లొంగదీయ ప్రయత్నించుట. 33

35. సీత లంకను శపించుట. 36

36 త్రిజటా స్వప్న వృత్తాంతము. 37

37. సీత రాక్షసాంగనలకు - అభయమిచ్చుట. 39

38. సీత నిరాశ చెంది ప్రాణముల విడువఁదలచుట శుభశకునములను గనుట. 40

39. వృక్షముననున్న హనుమంతుఁడు శ్రీరాముని గుణగణములను గానము చేయుట. 41

40. శ్రీరాముని గుణకీర్తనమును అలించి- ఆశ్చర్యచకితయై - సీత వితర్కించుట. 43

61 రావణుడు సప్తమంత్రి సుతులను హనుమంతుని జంప బంపుట. 67

62 హనుమంతుడు అక్షకుమారుని వధించుట. 68

63. హనుమ మేఘనాధునితో యుద్ధము చేయుట 69

64. ప్రహస్తుడు హనుమంతుని ప్రశ్నించుట 71

65. ప్రహస్తుడడిగిన ప్రశ్నలకు హనుమంతుడు రావణునుద్దేశించి సమాధానము చెప్పుట. ,,

66. పావని రావణునకు హితబోధ చేయుట. 72

67. హనుమంతుని హితబోధకు రావణుడు కోపము చెంది ఈ కోతిని చిత్రవధ చేయుడని అంగరక్షకుల కాజ్ఞనొసంగుట. 74

68. దూత అవధ్యుడని విభీషణుడు వారించుట. 75

69. హనుమంతుని తోక గాల్చుడని రావణుడాజ్ఞాపించుట. ,,

70. సీతాదేవి ప్రార్థనమున హనుమంతుని వాలాగ్నికీలలు చల్లనగుట. 76

71. హనుమంతుడు లంకను గాల్చుట. ,,

72. "సీతాదేవి దగ్ధమైనదేమో అని హనుమంతుడు చింతాక్రాంతుడగుట. 78

73. లంక గాల్చి వచ్చి సీతకు నమస్కరించి లజ్జమెయి నిలిచియున్న హనుమంతుని గాంచి సీత ప్రసన్నవదనయై అడిన మాటలు 79

74. హనుమంతుడు లంకనుండి మరలి వచ్చుట. 80

75. అంగదాదులు హనుమంతునకు స్వాగతము పల్కుట 81

76 హనుమదాదులు మధువనమును ప్రవేశించుట. 82

77. దధిముఖుడు హనుమదాదుల వారింపలేక

15. శ్రీరాముని బాణము అబ్ధిరమండలమును
భస్మము గావించుట 110

16. వారిధి-వారధి నిర్మాణ మార్గమును దెల్పుట 111

17. రాఘవుడు సేతు నిర్మాణమునకు ఆజ్ఞనిచ్చుట ,,

18. శ్రీరాముడు రామేశ్వరుని ప్రతిష్ఠించుట 112

19. నలుడు వారిధిపై వారధి నిర్మించుట ,,

20. శుకునిద్వారా రావణున కందచేసిన సందేశము 114

21. శ్రీరాముడు సువేలాద్రి నధిరోహించి లంకను గాంచుట 115

22 శుకుడు రావణుని దర్శించి తాను చూచివచ్చినది
విన్పించుట 116

23. రావణుడు శుకసారణు లనుగూఢచారులను బంపుట 117

24. శుక-సారణులు వానర సైన్య బలంబుల దెల్పుట 118

25. రాఘవుడు విచిత్ర శరప్రయోగమున రావణుని
ఛత్ర చామర కిరీటాదులను ద్రుంచుట 119

26. రావణుడు తన యోధాధిపతులకు ఆజ్ఞల నొసంగుట 120

27. మాతామహుడు మాల్యవంతుడు రావణునకు
హితబోధ గావించుట ,,

28. రావణుని ప్రేరణమున మాయావి విద్యుజ్జిహ్వుడు
ఖండితమగు రాముని శిరంబును - ధనుర్బాణములను
సీతకు జూపించుట విభీషణుని భార్య సరమ సీతాదేవిని
ఓదార్చుట. 122

29. అంగదుని రాయబారము 123

30. లంకను ముట్టడింప శ్రీరాముని సన్నాహము 126

31. విభీషణుని మంత్రులు గూఢవృత్తిని లంకా ద్వార రక్షణమును గాంచి వచ్చుట 127

32. శ్రీరాముడు తన వారల ప్రశంసించుట ,,

33. శ్రీరాముడు లంకాద్వార చతుష్టయమందున్న వీరులను ప్రతిఘటింపదగిన వారిని నియోగించుట 128

34. వానర సైన్యము లంకను ముట్టడించుట 130

35. వానర సైన్యమునకు - రాక్షస సైన్యమునకు జరిగిన సంకుల సమరము 131

36 ఇంద్రజిత్తు గావించిన మాయా యుద్ధము 132

37. శ్రీరాముని నియోగమున హనుమంతుడు ద్రోణాద్రిని గొనివచ్చుట - దివ్యౌషధములచే మృత వానరుల పునరుజ్జీవింపజేయుట. 134

38. సంజీవితులైన వానరులు విజృంభించుట మేఘనాథుడు యుద్ధము చేయ మరల వచ్చుట 135

39. అంగదుడు ఇంద్రజిత్తుని పరాభవించుట 138

40. ఇంద్రజిత్తు నాగపాశమున - రామలక్ష్మణులను బంధించుట ,,

41. నాగ పాశ బద్ధులగు రామ లక్ష్మణులను సీతకు జూపించుట ,,

42. సీతను సరమ ఓదార్చుట. 139

43. నాగపాశ బద్ధులగు రామలక్ష్మణులను గాంచి సుగ్రీవాదులు దుఃఖాక్రాంతులగుట. ,,

44. నారదుడేతెంచి గరుత్మంతుని స్మరింపుమనుట 140

| | | |
|---|---|---|
| 60. | హనుమంతుడు కాలనేమిని వధించుట ద్రోణాద్రిని గొనివచ్చుట. | 152 |
| 61. | లక్ష్మణుఁడు మూర్ఛనుండి లేచుట రామాదుల ఆనందము | 153 |
| 62. | రావణుడు విరథుఁడై యోడిపోయి నిజపరాభవమునకు బరితపించుట | 154 |
| 63. | సంజీవని దివ్య గంధముచే మూర్ఛితులైన వానర యోధులెల్ల లేచి సింహగర్జనలు చేసి విజృంభించుట | 155 |
| 64. | కుంభకర్ణుని నిద్రనుండి మేల్కొల్పుట | ,, |
| 65. | కుంభకర్ణుఁడు రావణుని జూడవచ్చుట | 157 |
| 66. | రావణ కుంభకర్ణుల సంవాదము | 158 |
| 67. | కుంభకర్ణుడు యుద్ధమునకు వచ్చుట | 60 |
| 68. | కుంభకర్ణుని యుద్ధము - వానర యోధులు ఓడిపోవుట | 162 |
| 69. | శ్రీరాముడు కుంభకర్ణునితో యుద్ధముచేయుట | 164 |
| 70. | శ్రీరాముడు కుంభకర్ణుని వధించుట | ,, |
| 71. | బ్రహ్మేంద్రాదులు- నారదుఁడు శ్రీరాముని స్తుతించుట | 165 |
| 72. | కుంభకర్ణుడు కూలుట విని రావణుడు పరితపించుట | 167 |
| 73. | రావణుడు దేవాంతక నరాంతకాదుల యుద్ధమునకు బంపుట | ,, |
| 74. | దేవాంతక-నరాంతకాదులను హనుమదంగదాదులు గూల్చుట | 168 |
| 75 | మహోదరుని నీలుడు - మహాపార్శ్వుని - ఋషభుడు వధించుట | ,, |
| 76. | అతికాయుని లక్ష్మణుడు బ్రహ్మాస్త్రముచే వధించుట | 169 |
| 77. | అతికాయుడు కూలిన వార్తవిని రావణుడు మిగుల దుఃఖించి - కుంభనికుంభాదుల బంపుట కుంభ-నికుంభాదుల వధ | 170 |

78. కుంభుని సుగ్రీవుడు, నికుంభుని హనుమ వధించుట అంగదుడు కంపన - ప్రజంఘులను వధించుట 171

79 శోణితాక్ష-యూపాక్షులను-ద్వివిదమైందులు వధించుట ,,

80 రావణుఁడు ఖరపుత్రుని మకరాక్షుని యుద్ధమునకుఁబంపుట 172

81. శ్రీరాముడు మకరాక్షుని గూల్చుట 173

82 రావణుడు చింతాక్రాంతుండగుట ,,

83. ఇంద్రజిత్తు తండ్రి దుఃఖమును వారించుట 174

84. మేఘనాదుడు అభిచారికహోమమును చేయబూనుట విభీషణుడు రామునకు దెల్పి వానిని వధించుటకు లక్ష్మణుని బంపుమనుట 175

85. ఇంద్రజిత్తుతో యుద్ధము సేయ లక్ష్మణుఁడు బయలుదేరుట 176

86. అభిచారిక హోమస్థలమును విభీషణుఁడు లక్ష్మణునకు జూపించుట ,,

87. యజ్ఞ విఘ్నము గావింపుమని లక్ష్మణుని హెచ్చరించుట 177

88. మేఘనాదుఁడు హోమ కార్యము విడచివచ్చుట 178

89. మేఘనాద - లక్ష్మణుల ద్వంద్వ యుద్ధము 179

90. లక్ష్మణుని చెంతనున్న విభీషణుని ఇంద్రజిత్తు నిందించుట - మేఘనాదునకు విభీషణు డిచ్చిన సమాధానము ,,

91. ఇంద్రజిత్తు - లక్ష్మణులు గావించిన ఘోర సంగ్రామము 180

92. లక్ష్మణుఁడు మేఘనాదుని గూల్చుట 183

93. శ్రీరాముఁడు లక్ష్మణుని అభినందించుట 184

94. ఇంద్రజిత్తు కూలిన వార్తవిని రావణుడు పరితపించుట 185

95. రావణుఁడు క్రోధపరవశుఁడయి సీతను జంపబోవుట - సుపార్శ్వుడు వారించుట 187

113. అగ్రజుని మృతికి విభీషణుఁడు దుఃఖించుట 214
114. లక్ష్మణుఁడు విభీషణుని ఓదార్చుట ,,
115. శ్రీరాముని ఆనతిని విభీషణుఁడు రావణునకు అంత్య
క్రియలు గావించుట 215
116. శ్రీరాముని విజయవార్తను మారుతి సీతకుఁదెలియజేయుట,,
117. శ్రీరాముడు సుగ్రీవాదులను అభినందించుట 217
118. మాతలిని అభినందించి పంపించుట ,,
119. విభీషణ పట్టాభిషేకము 218
120. విభీషణుఁడు కానుకలతో శ్రీరాముని జూడవచ్చుట 219
121. సీతను అలంకరించిగొనితెమ్మని శ్రీరాముఁడు విభీషణునకు
దెల్పుట సీతను జూడ వానరులు సందర్శించుట 220
122. శ్రీరాముఁడు సీతను నిష్ఠురోక్తుల నొప్పించుట 221
123. సీత అగ్నిప్రవేశము గావించుట 222
124. అనలుఁడు సీతసుశీల అని అభివర్ణించి శ్రీరామునకు
అప్పగించుట 224
125 శ్రీరాముఁడు అందఱను గలయంగనుంగొని గంభీరముగా
నాడినమాటలు 224
126. పద్మభవుడు శ్రీరాముని స్తుతించుట 225
127 శ్రీరాముఁడు దివ్యరూపధరు తండ్రి దశరథుని గాంచుట
ఆతని ఆశీస్సులందుకొనుట 228
128. ఇంద్రుఁడు శ్రీరాముని స్తుతించుట 229
129. దేవేంద్రుఁడు మృతవానరుల జీవింపఁజేయుట 230
130 విభీషణుఁడు తన ఆతిథ్యమును స్వీకరింప శ్రీరాముని వేడు
కొనుట ,,

149. భరతుడు సుగ్రీవాదులకు విడుదులు ఏర్పఱచుట 254
150 శ్రీరామపట్టాభిషేకమునకు గంగాదిపుణ్యనదీనద సముద్ర జలములను హనుమదాదులు గొనిదెచ్చుట ,,
151. శ్రీరామపట్టాభిషేక మహోత్సవము 255
152 ఇంద్రుడు శ్రీరామచంద్రుని స్తుతించుట 258
153. శంకరుఁడు శ్రీరాముని ప్రశంసించుట 259
154. శ్రీరామచంద్రుఁడు వేదపండితులకు భూరిదానంబులు గావించుట 260
155. శ్రీరాముడు సుగ్రీవాదుల గౌరవించుట 261
156. సుగ్రీవాదుల వీడ్కొలుపుట 262
157. హనుమంతునకు వరప్రదానము 263
158. గుహునియెడ ఆదరభావము చూపుట 264
159. ఆత్మానుభూతి ,,
160. రామరాజ్యము 265
161. స్వస్తివాచకము 268
162. మంగళము 268
163. ఫలశ్రుతి 269

గీ. ఈమె రావణు అంతఃపురేశ్వరేమొ
సీతగా నెంచి యాడితి సిగ్గుగాదె!
వానరత్వమ్ము నియ్యెడ మానవైతి
జాలిధర్మమ్ము పోదు విజ్ఞానికైన. 58

## నిద్రాపరవశులయిన స్త్రీజనమును గాంచుట పాపంబగునేమో అని హనుమ చింతించుట

క. అంతఃపురమున నిద్రా
క్రాంతల కాంతాజనమ్ము గాంచుట దోషం
బెంతయు అయినను సీతా
కాంతను కాంతలలోనఁ గనవలె గాదే. 59

క. వనితల గాంచిన నాదగు
మనమున దుశ్చింత లేశమాత్రము లేదే
మనమే జనులకు పాపం
బునకుం బుణ్యంబునకును మూలము గాదే. 60

క. అని బుద్ధిమంతుఁడగు నా
హనుమంతుఁడు మదినినెంచి ఆ తల్పమునం
దున ప్రక్క బరుండిన రా
వణు తేజశ్శాలి పంక్తివదనున్ గాంచెన్. 61

## హనుమంతుఁడు రావణుని గాంచుట

గీ. ధవళతర హంసతూలికాతల్పమందు
రాశి పోసిన గురుమాషరాశి పోలె
కమలకాసారమున మత్తగజము పోలె
రావణుండొప్పె త్రిజగతీరావణుండు. 62

గీ. అట్టి జగజెట్టి రావణు నంతవాఁడు
ప్రేమమీరంగ నిన్ను బ్రార్థించుచుండ
పలుకోపేమి? దైన్యం బిదేల నీకు!
అతనితో నీవు భోగమ్ము లనుభవించు. 145

క. మందోదరి మొదలగు తన
సుందరులన్ గనక నిన్నె చూడఁగవచ్చెన్
డెందమ్మున ప్రేమమ్మిది
ఇందిందిరవేణి! అతని నేల విడేలా! 146

గీ. వనజభవునకుఁ దా ముని మనుమఁ డితఁడు
పరమశైవుఁడు గొప్ప తపస్వి యితఁడు
భోగభాగ్యమ్ములా ఇంద్రభోగి యితఁడు
అతఁడె నిను గోరె నీదు భాగ్యమ్ము గాదె! 147

గీ. మానహీనుండు వట్టి యమాయకుండు
రాజ్యహీనుఁడు దీనుం డరణ్యవాసిఁ
గోరెదవు నీవు గద! వట్టి గోలవమ్మ!
భాగ్యశాలిని రావణుఁ బడయు మబల! 148

గీ. అంతిపురిలోన సహస్రసంఖ్య సఖులు
నిన్ను సేవింత్రు నిరతమ్ము నియతభక్తి
రాజభవనంబునందున రాక్షసేంద్రు
అంకమును బొందు టరయ భాగ్యమ్ముగాదె! 149

గీ. రక్కసు లీ గతి విడువక
ఒక్కొక్కరు బోధసేయ ఒక్కొకరీతిన్
పొక్కుచు జానకి మిక్కిలి
రక్కసి మూఁకలను గాంచి రాగిలి వలికెన్. 150

గీ. ఇంతలింతలు చూడ మీ రంతలేని
రాక్షసులతోడ నెట్లు పోరాడగలరు?
సాయుధులు వారు మీరు నిరాయుధులుగ
శాతఖడ్గాది చటులశస్త్రములు గలవె? 252

గీ. తగిన సన్నాహ మెదిలేక దైత్యకోటి
నెదిరి సంగ్రామమును జేయ నెవరితరము!
వ్యూహనిర్మాణచతురులో యూధపతులు
వానరేంద్రుని సేన నెవ్వారుగలరు? 253

గీ. మాత! వినుమమ్మ! రామలక్ష్మణుల నాదు
భుజములందున దాల్చి అంభోధి దాటి
వత్తు నే నింక వానరవల్లభుండు
క్షణములో దాటివచ్చు నీ సాగరమ్ము. 254

గీ. అంగదాదికసకల యూథాధిపతులు
వార్ధి తరియింప వారు సమర్థులమ్మ!
వ్యూహనిర్మాణదక్షు లాయోధనమున
అగనగమ్ములె మాకెల్ల నాయుధములు. 255

గీ. అనిన ఇంచుక నవ్వి ఆ అవనితనయ
హనుమ చూడంగ నీవు వ్రేలంత లేవు
దాల్తు వెట్టులు వారి స్కంధమ్మునందు
నీదు పలుకెట్టు విశ్వసనీయమగును? 256

గీ. వానరులు తాము నీవంటి వారుగాదె!
అగనగమ్ములు దాల్చి పోరాడగలరె!
వారు తరియింతు రెట్లు దుష్పారవార్ధి?
వ్యక్తమయ్యెను నీ కపిత్వమ్ము హనుమ! 257

ఆ. హనుమ అంత మందరాద్రినా మెయి పెంచి
గగనమునకు నెగసి గరుడునట్లు
వాలమార్చి శత్రువారమ్ము వెనఁ దూల్చి
పరిఘమునను నేలఁబడఁగ మోఁది. 817

చ. కరిఘటలెల్లఁ గూల్చి తురగమ్ముల వాల్చి శతాంగపాళులన్
పరిఘగదాప్రహారముల భంగమునేసి పరాక్రమించి వే
తరుగిరిశాఖలన్ గొని పదాతిదళంబుల గిట్టి ప్రేల్చిడిన్
కరువలి పట్టి సింహగతి గర్జనసేయఁగ పాఱి రందఱున్. 818

మ. హతశేషుల్ వఱతెంచి పాదపతులై ఆ పంచసేనాపతుల్
హతులౌటన్ దెలుపంగ రావణుఁడు కోపావేశరూపాక్షుఁడై
మతిఁ జింతించుచు సప్తమంత్రిసుతులన్ మాతంగయానంబులన్
ద్రుతరీతిన్ జని శక్తిమంతు హనుమంతున్ జంపఁ బంపెన్
వెనన్. 819

## రావణుఁడు సప్తమంత్రిసుతులను హనుమంతున్ జంపఁ బంపించుట

ఉ. వారు చతుర్విధప్రచురవాహినితో నెదిరించి పేర్చి వి
స్ఫారధనుర్విముక్త శితసాయక భల్లములన్ వెలార్చ, నా
ధీరుఁడు మారుతాత్మజుఁడు దీప్తహుతాశనమట్లు రేఁగి, ఆ
తోరణ లోహదండమున దోహలుఁడై పరిమార్చె వారలన్. 820

ఆ. చావుదప్పి భటులు సంభ్రాంతిఁ వఱతెంచి
మంత్రిసుతుల ఘోరమరణవార్త
తెలియఁజేసినంత దీప్తాగ్నిశిఖ వోలె
మండిపడుచు రావణుండు పదరి. 821

గీ. అనిన హనుమంత ! నీవొడు వంతవాఁడ
విందు నామది నందేహమేమి లేదు
కాని రాఘవుఁ డుత్తమ క్షత్రియుండు
పడులు తననతి విడిపించ భావ్యమగునె ! 384

ఉ. ఆతఁడు రాక్షసాంతకమహాస్త్రవిదుండు, మహాత్ముఁ డీ జగ
జ్జాతమునెల్ల నిచ్చ నుపసంహరణంబును జేయఁజాలు, తా
నాతతవిక్రమస్ఫురణ ఆసురనాథుని గూల్చి రావణున్
జేతమెలర్ప నన్ గొనిన శ్రీరఘువీరుని కద్దియుత్తమౌ. 385

క. కావున రెన్నెల లెట్టులొ
జీవములన్ దాల్చియుందు శ్రీరఘువీరుం
డీ వారిధి బంధించియు
రావణు వధియింప వేగ రావలెననుమా ! 386

ఆ. నెల వొనంగుదేని శీఘ్రమ్ము నే నేగి
అమ్మహాత్ము దర్శనమ్ము చేసి
జనని ! తావకీన సందేశ మదియెల్ల
విన్నవించి వారి వేగఁదెత్తు. 387

ఆ. అనుచుఁ బలికి పవనతనయుండు వినతుఁడై
జనని విమలపాదజలజములకు
భక్తి నతులు సేయ "పావని ! విజయోస్తు !"
అనుచుఁ బలికి హనుమ ననిచెఁ గూర్మి
రమ్యసుగుణసాంద్ర ! రామచంద్ర! 388

## హనుమంతుఁడు లంకనుండి మరలివచ్చుట

ఆ. జనని గాంచి కార్యసాఫల్యమును గాంచి
ఇంచు భక్తి మది న్మరించి నిన్ను
తిరిగి పోవనెంచి తిలకించి పై దేహి
అంజలించి భక్తి నరిగె హనుమ. 389

గీ. వాని నిరసించి అటు నరవైపు చూచి
మిత్రరూపమ్ము దాల్చిన శత్రు వితఁడు
జ్ఞాతినాశంబె గోరెడు జ్ఞాతు లెవరు
తమ్ముఁ డీతండు గాదు నా తమ్ముఁడైన
అట్లు పలుకునె ఇంత భయమ్ములేక. 49

గీ. తమ్ముఁ డీతండటంచు నే దలఁచి మదిని
ఇతని మాటల నిట్లు సహించినాడ
అన్యుఁ డెవఁడైన ఇట్లు దా ననియెనేని
సంహరింపనె వాని తక్షణమనంద. 50

క. తమ్ముఁడవైయుండియు నా
సొమ్మును దినుచుండి శత్రు జేరుఁడటంచున్
ఇమ్మెయి వినుతింతువె ! ఛీ !
పొమ్మని ఖడ్గంబుదూసి పొమ్మని కసరెన్. 51

క. వినవెంతగఁ జెప్పిన రా
మునివలనన్ లంకకెల్ల ముప్పగు నింకన్
కనలే నేనీ చేటును
చనువాఁడను రాముఁ డింక శరణము నాకున్. 52

ఉ. రామునితోడ వైరమది రాక్షసరాజ ! భయంకరమ్ము, సం
గ్రామమునందుఁ జూచెదవుగా ఇఁక వేరుగఁ జెప్పనేం ! శ్రీ
రాముని శాతసాయకపరంపరలొక్కట చుట్టుముట్టి, ఉ
ద్దామమహాగ్నికీలముల దగ్ధముచేయును లంక త్రెళ్ళఁడిన్. 53

ఆ. అనుచు నాదు మాటలన్నియు వినిపించు
రాక్షసేశ్వరుండైన రావణునకు
పొమ్మటంచు విడిచిపుచ్చిన శుకదారు
నతఁడు నతులు చేసి మరలిపోయె
రమ్యసుగుణసాంద్ర ! రామచంద్ర ! 108

## సువేలాద్రి నధిరోహించి శ్రీరాముఁడు లంకను గాంచుట

గీ. ఇనసుతుఁడును హనుమ లక్ష్మణులు గొలువ
అంగదాదులు వెనువెంట ననుసరింప
అమ్మహాగిరి నధిరోహణమ్ము సేసి
హనుమ చూపింప నీదు చెంతననె నిలిచి
రాక్షసేంద్రాభిరక్షిత రాజధాని
గాంచితివి గాదె దివ్యలంకాపురమ్ము. 119

చ. అదె దనుజేంద్రపాలితమహాపురముందరఘుంబిగోపురం
బదె రథవాజికుంజరభటాంచితసంకులరాజమార్గమ
ల్లదె బహురత్ననిర్మితమహాభవనాంచితరాజసౌధమ
ల్లదె సువిశాలగోపురసమంచితదుర్గము రత్నభాసురం
బదె బహువర్ణకేతనపటాంచలసుందరధర్మసౌధ మ
ల్లదె సువిశాలవార్ధిపరిఖావృతసాలము సంక్రమాంచితం
బదె శతకోటిరాక్షసబలౌఘసురక్షితదిక్చతుష్టయం
బదె గను లంక, సాధ్వి జనకాత్మజ యున్న వనంబదే ప్రభూ!

క. అని చూపించిన పావని-
కనుగొని లంకాపురమ్ము కడుకోపమునన్
ఏమ మనిలజ ! రాక్షసు రా
వణుఁ గూల్చెద పుత్రమిత్రవర్గముతోడన్. 21

క. కొందఱు దశగజబలు లిఁక
కొందఱు శతదంతిబలు లకుంఠితసత్త్వుల్
కొందఱు నాగాయుతబలు
లందఱు వింధ్యాద్రిమందరాద్రి సమానుల్. 185

క. అని తెల్పిన విని వారల
ననిచియు సైన్యాధిపతుల నందఱ గనుచున్
మన లంకాపురవర ర
క్షణకై సన్నద్ధులగుడు సైన్యముతోడన్. 186

## రాఘవుఁడు విచిత్ర శరప్రయోగమున రావణుని ఛత్ర-చామర కిరీటాదులను ద్రుంచుట

క. అని పల్కి మంత్రివరులను
గనుగొని వానరుల నొంపగా గలవారిన్
మనవారల వే బంపుడి
అనుచుండగ అంతలోన అచ్చెరువెనఁగన్. 187

ఉ. అచ్చట నీవు- లక్ష్మణుఁ డహస్కరపుత్రుఁడు యూథనాథులున్
అచ్చెరుపాటు నెందగ విహాయసవీధికినంటు శోధమం
దచ్చుగ నున్న రావణు నహంకృతి గర్వమదంప నెంచి వే
హెచ్చిన కోపవేగమున ఇంద్రధనుస్సును బోలు చాపమున్
బెచ్చెర దాల్చి నారిని విచిత్రశరావళి గూర్చి యేయగా
వచ్చి శరంబు లొక్కమొగి వైద్యుతకాంతుల నింపి యెగ్గడన్
వ్రచ్చెను ఛత్రచామరవరంపరలొక్కట చిత్రభంగినై
గ్రచ్చుఱ పంక్తికంఠు నవరత్నకిరీటముచెల్ల దుల్చి, వే
వచ్చి త్వదీయమౌ శరధి అన్నియు నెప్పటియట్ల చేరగా
అచ్చెరువంది చూచిరి వియచ్చరులున్ దనుజేంద్రు మంత్రులున్.

## రామలక్ష్మణులు లేచుట - సుగ్రీవాదులు ఆనందము

ఉ. నీపను లక్ష్మణుం డపుడు నిల్చి ధనుర్ధరుడైన యంత సు
గ్రీవుఁడు ఆ విభీషణుఁ డరిందముతో హరియూథనాథులున్
పావనియున్ ముదశ్రువుల వర్షము కన్నులఁ జారిపార, ఆ
రావణుగుండె ప్రీలగ పరాక్రమకేళుల బొబ్బరించినన్. 226

## రావణుఁడు నివ్వెరపాటు చెందుట
## ధూమ్రాక్షుని యుద్ధమునకుఁ బంపుట

ఉ. రాక్షసరాజు నెమ్మది కరమ్ము వెఱంగును జెంది క్రోధతా
మ్రాక్షుఁడునౌచు, యూథపతు లందఱితో సరదీర్చి—అందు ధూ
మ్రాక్షుని వజ్రదంష్ట్రిని- ప్రహస్తు అకంపను గాంచి వీరులన్
శిక్షణమంద వానరుల నెల్ల వధింపుఁడటంచుఁ బంచినన్. 227

## ధూమ్రాక్షుని యుద్ధము - హనుమంతుఁడు వానిని వధించుట

శా. ధూమ్రాక్షుండు మహారథుండు విలసద్దోర్దండగర్వంబునన్
తామ్రాక్షుండయి ఖడ్గశూలపరశూద్దండాయుధాభీలుఁడై
ధూమ్రాక్షిద్వయ వహ్నిగోళముల- ని ర్ధూమాగ్ని కీలావళీ
తామ్రజ్వాలలు ప్రజ్వలింపగ మహోద్దండప్రచండాకృతిన్. 228

చ. రథగజవాజిముఖ్య- చతురంగబలంబులతోడ వీరతన్
ప్రథనవిహారమున్ సలిపి వానరవీరులఁ గూల్చి వాల్చుచున్
వ్యథితులఁజేయ వాని గని వాయుసుతుండును జేర్చి యార్చి వే
రథగజవాజిరాజులను రాక్షసకోటిని గూల్చె యుద్ధతిన్. 229

గీ. పాననిద్రాప్రమత్తుండ నవ్యశీల !
ఎవరుమనవారొ శాత్రవులెవరొ యెఱుఁగ
గాన శీఘ్రమ్ము పొమ్ము ! అగ్రజునియాజ్ఞ
యుద్ధమొనరింతు నింక మహోగ్రవృత్తి. 819

గీ. క్షీరవారాశి మంథరగిరిని బోలె
కమలకాసారమును గంధగజమువోలె
వానరాధిపవాహినీవార్ధిఁ జొచ్చి
కలఁచివైచెను ఆకుంభకర్ణుఁడంత. 820

## కుంభకర్ణుని యుద్ధము-వానరులోడి పాఱుట

చ. జలధిగభీరవారితలసంచరదుగ్రమహాతనూతిమిం
గిలమన కుంభకర్ణుఁడటుకీశగణాంచితభీమవాహినీ
జలనిధిసొచ్చి ఆప్లవగసైన్యము పట్టి గ్రసించుచుంతటన్
కలగుడుసెంది వాహిని కకావికలై వెఱతెంచె దిక్కులన్. 821

ఆ. అంబరంబునంటు ఆతనిదృష్టికి
అంతలేని ప్లవగులింతలేని
మశకమక్షికముల మాదిరి గాన్పింప
కాలకేలి వారి నేలరాచి. 822

క. ఇనజుని ప్లవగాధిపుని
గని వానిని బలిమిఁబట్టగాఁజను నంతన్
హనుమంతుఁడు అంగదుఁడున్
ఘనతరులన్ మోది వాని గర్వమడంపన్. 823

## శ్రీరాముడు కుంభకర్ణునితో యుద్ధము చేయుట

చ. అని-వని నారగస్త్యుఁడు మహాముని యిచ్చిన యింద్రచాపమున్
గొని ఘనవారిదంబుగతి క్రూరనిశాతశరప్రవర్షమున్
దనుజనగంబుపైఁగురిసి దారుణగైరికధాతుధారలో
యనరుధిరప్రవాహమున. ఆతనిముంచిన ఘోరమూర్తియై 829

ఉ. కాలునిబోలియంత-షటకర్ణుఁడు కన్నులగ్రమ్మ మంటలున్
శూలముకేలఁబూని కడుశూరత నిన్నెదిరింవ నీవు వా
ఫాలవిలోచనుండనగవజ్రనిశాతమహాశరమ్ముగన్
వ్రాలఁగఁజేసివావుగదె వాని సశూల కరాళహస్తమున్. 830

## శ్రీరాముడు కుంభకర్ణుని వధించుట

ఉ. సాలమహానగప్రచురశాఖనుబోలు తదీయబాహువున్
నేలనుగూల్ప వానరులనేకులు వ్రాలిరి తద్భరమ్మునన్
వాలిన కోపవేగమున వాఁడును వామభుజార్గళమ్మునన్
గూలిచి పెక్కువానరుల ఘోరముగా నినుబట్టవచ్చెనన్. 831

క. పిడుగున్ బోలిన శరమును
వడిధనువున దొడిగె వానివామకరమ్మున్
బడనేసిన కొమ్మలుదెగి
పిడుగడచిన వృక్షమట్లు పీతభుజుండై. 832

గీ. హ్రాదినీఘోరధారాప్రహారముసను
పక్షములుద్రెవ్వికూలిన పర్వతమ్ము
పోలిర క్తప్రవాహమ్ము పొంగిపొరల
ఘోరనాదమ్ముచేసి దుర్వారగతిని. 833

ఉ. వారలు రాజునాజ్ఞ అనివార్యపరాక్రమశాలులుద్ధతిన్
దారుణఖడ్గతోమరగదాపరిఘాదుల దాల్చి అర్చుచున్
ఘోరున పోరునల్ప రణభూమినభోంతరసీమగప్పి, అ
వ్వారలఁగాంచి అంగదుఁడు వాయుసుతుండును యూథనాథులున్

## దేవాంతక నరాంతకాదుఁను హనుమదంగదాదులు గూల్చుట

చ. పదభుజవాలఘాతముల వారలసైన్యములెల్లగూల్చి అం
గదుఁడు మహాభుజుండు పరిఘమ్మున గూల్చె నరాంతకున్ పదిన్
గదగాని వాయునందనుఁడు ఖస్థితు నాత్రిశిరస్కుగ్రూరునిన్
మదమడగంగనేయుచు అమానుషశక్తిని గూల్చెనాతనిన్. 850

క. అంతట హనుమంతుని దే
వాంతకుఁడెదిరించి పోర వానిన్ గదచే
అంతంబొందించెను— కా
లాంతకుఁడో యనగ హనుమ అద్భుతశక్తిన్. 851

## మహోదరుని నీలుఁడు, మహాపార్శ్వుని ఋషభుఁడు వధించుట

ఉ. అరనికారుచిచ్ఛాయన అర్చుచు-పేర్చుచు శూలధారియై
హోరున పోరవచ్చెడు మహోదరు నీలుఁడెదిర్చి నిల్చి ఆ
వ్వీరుని శూలమున్ విఱిచి విక్రమమున్ భుజశక్తి మీరగా
దారుణమౌ గదాహతిని-తచ్ఛిరమున్ విదళించె గ్రక్కునన్. 852

క. అంత మహాపార్శ్వుఁడు దు
ర్దాంతుఁడు పెన్గదను బూని దర్పమెనంగన్
దంతురవానరసైన్యము
అంతము గావింపఁ దొడఁగె ఆగ్రహవశుడై. 853

గీ. ఋషభుఁడంతట ఉన్మత్తవృషభమట్లు
మత్తవేదండమట్టులున్మత్తుఁడగుచు
వాలమునఁ జుట్టి అమ్మహాపార్శ్వు గట్టి
తద్గదాహతి అతని మూర్ధమ్ము ద్రెచ్చె. 854

## అతికాయుని లక్ష్మణుఁడు బ్రహ్మాస్త్రముచే వధించుట

ఉ. చతురశ్వాన్వితమౌ రథమ్మున మహాచాపమ్ము చేఁబూని ఆ
అతికాయుండతికాయుఁ డుద్ధతిని శంఖారావమున్ జేయుచున్
శతసాహస్రనిశాతసాయకమహాసారమ్మునన్ వానరుల్
క్షితిపైఁ గూలఁగఁ జేసి యార్చె విజయశ్రీవిక్రమస్ఫూర్తిమై 855

ఉ. వానివరాక్రమమ్ముఁ గని వానరవీరులు విచ్చిపాఱ, రా
మానుజుఁ డాగ్రహంబున మహాధనువున్ ధరియించి వీఁకమై
సానలుగొన్న వజ్రసమశాతశరంబులఁ గూల్చి సారథిన్
వానిరథాశ్వముల్ గెడపి వాని శరంబున జేసె మూర్ఛిలన్. 856

ఆ. మూర్ఛనుండి లేచి ముక్కంటియున్ బోలె
అన్యరథము నెక్కి అతఁడు వచ్చి
ఘోరచాపమంది క్రూరాశుగమ్ముల
పరప వానినెల్ల భంగపఱచె. 857

క. కుంభనికుంభులు బలనం
రంభము చూపించియార్చ రణభువిగదతో
కుంభుని రవిజుఁడు గూల్చె, ని
కుంభుని వరిమార్చె హనుమ కోపోద్ధతుఁడై. 863

## అంగదుఁడు కంపన ప్రజంఘులను వధించుట

క. కంపను ఘనభుజు ప్రజంఘున్
కంపను దుర్దాంతుఁగాంచి ఘనపరిఘమునన్
జంపి ప్రజంఘుని దానన
అంపెన్ యమసదనమునకు అంగదుఁడలుకన్. 864

## శోణితాక్ష-యూపాక్షులను ద్వివిదమైందులు వధించుట

ఆ. శోణితాక్షుఁడైన శోణితాక్షుండును
ద్వివిదుమీదికురుక ద్వివిదుఁడలుక
గదనుదాల్చి అతని గదిని తచ్ఛిరమును
గదనుమోది గూల్చె గదనభూమి. 865

క. యూపాక్షుండది గన్గొని
కోపము దీపింప దానవుఁడతిశక్తిన్
చాపము దాల్చి శరంబుల
ఏపునఁగురిపింప మైందుఁడేచినకినుకన్. 866

చ. పరిఘముఫూని వానిరథవాహములన్ బరిమార్చి అర్చి, ఆ
అరదముగూల్చివేలకు మహాభుజశక్తినిజాపి త్రిప్పి ఆ
పరిఘముతోడ వానితల ప్రయ్యలుసేసి మహాజవంబునన్
కరిరథవాజిపద్భటుల- కాలునివోలిక గూల్చెనుగ్రుఁడై. 867

గీ. మేఘనాదుండు నంత నమేయవీర్యుఁ
డన్యరథమున వచ్చి అనన్యశక్తి
నిశితశరవృష్టి వానరానీకపతుల
అడచినేలకు క్రోధతామ్రాక్షుఁడగుచు. 479

గీ. రథము విఱిచి సింహగర్జనము చేసి
క్ష్మాతలంబునుగ్రుంగ లక్ష్మణునిదాని
క్రూరనారాచమును వింట కూర్చి పేర్చి
గాఢనేసిన సౌమిత్రికనులు తిరిగి
క్షణము మూర్ఛిల్లితేరి తత్క్షణమలేచి 480

## లక్ష్మణుఁడు ఇంద్రజిత్తును గూల్చుట

చ. మనమున నిన్ స్మరించి అసమాన బలంబును వీర్యమంది, రా
వణి పెనుగుండె చొచ్చిచన వాడిశరంబున నేసి వాల్చె, అ
తని బహువాహినీపతుల దంతితురంగరథాదులన్ వడిన్
రణభువిగూల్చి లక్ష్మణుఁడు రాక్షసకోటికలంగిపాఱఁగన్. 481

గీ. రాముఁడాతండు నిరత ధర్మాత్ముఁడేని
సతతసజ్జన నుత సత్యసంధుఁడేని
ద్వంద్వరహితుండు అప్రతిద్వంద్వుఁడేని
ఇంద్రదైవతమై మించు ఈ శరమ్ము
మేఘనాదుని గూల్చు నమోఘశక్తి
అనుచు మనమున తన్మంత్రమును స్మరించి. 482

శ్లో. ధర్మాత్మా సత్యసంధశ్చ
రామో దాశరథిర్యది
పౌరుషేచాప్రతిద్వంద్వ
స్తదైనం జహి రావణిమ్.

(శ్రీమద్రామాయణము)

ఉ. అతని విక్రమంబుగని ఆయతభీమధనుర్ధరుండవై
కాతరరావళిన్ బరపి సత్వరమాతని బాణజాలముల్
ధూతలిగూల్చి వాలిచి ప్రరూఢనిశాత శరావళిన్ వడిన్
ఖ్యాతపరాక్రమమ్మెనఁగ ఆ దశకంఠుని గప్పి ఉగ్రతన్. 499

క. ఝణఝణ జ్యానాదమ్మును
ఢణఢణ బాణారవము దశపైచెలఁగన్
రణభువి నంతట రక్తపు
మడుఁగులు సృష్టించితివి మార్గణవృష్టిన్. 500

క. శలభమ్ముల గతిరాక్షస
బలములు చెలరేగి నీదు బాణాగ్నిపడిన్
విలవిలఁబడి శత్రులు నెడి
మలమలఁ మాడిరి నిమిషమాత్రములోనన్. 501

క. ఒక్కొక రాక్షస వీరుని
కొక్కొక రూపంబుదాల్చి ఒక్కొకదనుజున్
ఒక్కొక క్షణకాలమునన్
చక్కడగించితివి దైత్యసైన్యములెల్లన్. 502

## రావణుఁడు మూర్ఛనందుట – సారథి రథమును గొనిపోవుట

గీ. విశ్వరూపంబు దాల్చిన విష్ణువితఁడు
ఇతని నెదిరింప శక్యమే యెవరికైన
అనుచు పాఱెను దనుజ సైన్యంబదెల్ల
రమ్యగుణసాంద్ర! శ్రీరఘురామచంద్ర! 503

## విభీషణుఁడు కానుకలతో శ్రీరాముని చూడవచ్చుట

వ. పురజనముఖ్యులున్ సచివపుంగవు లున్నతసైనికాదులున్
వరిజన-కోటి బంధువులు వానరముఖ్యులు వెంటనంటిరాన్
అరదముపై విభీషణు డనర్ఘవిభూషలు రత్నరాశులున్
వరమణిహారముల్ గొనుచు వచ్చెను పక్ష్మలతోడ నిన్గనన్. 582

గీ. వచ్చి నతిచేసి నీ పాదవనజములకు
పూజచేసెను నవరత్నరాజితోడ
అతని భక్తికి మెచ్చి నీ పతిని నెత్తి
కౌఁగిటను జేర్చి మిక్కిలి గారవించి. 583

## సీతను అలంకరించి గొనితెమ్మని శ్రీరాముఁడు విభీషణునకు దెల్పుట

గీ. జనకజాతను రాజ! సుస్నాతఁజేసి
విరజవస్త్రాభరణాభూషిత విమల చరిత
తగువిధంబున మత్సన్నిధానమునకు
శిబికనెక్కించి తెమ్మటంచు వచించెనంత. 584

గీ. వినయమున మ్రొక్కి ఆ విభీషణుఁడు పోయి
తనదు రాణికి నరమశంతముగ దెల్ప
ఆమె అత్యంతభక్తి ఆ అవనితనయ
అంతిపురికిని గొనివచ్చి ఆదరించి. 585

గీ. అమలమణిగణరత్నపీఠమున నుంచి
పుణ్యసతులను గూడి ఈ పుణ్యసాధ్వి
వినయభావాన స్నానాదివిధులు నెరపి
చక్కగ నైనేయుదనుచు ఆజ్ఞల నొనంగ. 586

గీ. అని హనుమంతుని గనుగొని
జనకజ గొనితెమ్ము పాదచారిణి గాగన్
గనుగొందురు మనవారలు
జననిన్ గసుకిరి జనకజాతన్ సీతన్. 590

గీ. అనుచు( బనిచిన నీ యాజ్ఞ హనుమ యేగి
శిబికలో నున్న ఆ మాత సీత(గాంచి
వినయమున మ్రొక్కి ఓ తల్లి! విభునియాజ్ఞ
పాదచారిణివై రమ్ము పరమసాధ్వి! 591

చ. అన విని భర్తృనాజ్ఞ జనకాత్మజ పల్లకి దిగ్గివచ్చె ఆ
వనచరులెల్ల పుణ్యజనవర్గము అచ్చెరువంది చూచుచున్
గనుగొన సిద్ధితల్లి త్రిజగంబుల నెందును జూడలేమటం
చును వచియించి మాతృమతి( జూచి సతుల్ హొనరింప రందఱున్.

## శ్రీరాముఁడు సీతను నిష్ఠురోక్తుల నొప్పించుట

గీ. వంచవటినున్న యప్పుడు పాపబుద్ధి
రావణుఁడు వచ్చుటెఱిఁగి కార్యంబుపొంచె
ఛాయగా నుంచినట్టి ఆ మాయసీత
విడిచి పావకగర్భస్థ విమలచరిత
సీత గైకొందు ననుచు యోచించి మదిని
వినయభావంబుతో వచ్చి వినతిచేసి
తలను వాలిచి మిగుల( గొందలము చెందు
చున్న సీతను గని ఆమె చిన్నవోవ
నిష్ఠురోక్తుల నొప్పించి నిందసేయ

అనుజుతోఁ గూడ మీరభ్యంగనంపు
స్నానమొనరించి స్వర్ణవస్త్రములు గట్టి
హారకేయూర మకుట హారాదులెల్ల
దాల్చి నేఁ జేయు అతిథి సత్కారములను
అందఁ గోరెదనని ఆనందమంది
వినయపరుఁడైన ఆ విభీషణుని గాంచి. 820

భరతుఁడు సోదరుం డమితభక్తుఁడు మాకయి వేచియుండు రా
నిరతము బ్రహ్మచర్యవ్రత నిష్ఠతపంబును జేయుచుండె సో
దరుఁ డట నట్టులుండగను త్వత్కృత సత్కృతు లెట్లుగాంతు భ
వరగుణ! ఆదరంబు మెయి వానరరాజును సత్కరింపవే
వరమము దమ్ము జెందెదను బాంధవభావము చూపుచున్న సు
దరమెనగంగ ఆ యినజు తత్పరివారము రత్నభూషణాం
బరముల భక్ష్యభోజ్యముల భవ్యఫలంబులఁ దన్పి అంతటన్
వరమణి రత్నహారముల వారికి నీకును దెచ్చియిచ్చునన్. 821

ఉ. మెచ్చితి నీదు సత్కృతికి మెచ్చితి నీదగు భవ్యభక్తి నే
నచ్చపు భక్తియుక్తఫలమైనను పత్రమొ పుష్పమైననున్
దెచ్చినఁ జాలుగాదె! ఇటు తెచ్చితి మౌక్తిక రత్నహారముల్
ఇచ్చకు మెచ్చువచ్చె వరమిచ్చెద గొమ్ము విభీషణా! అనన్
అచ్చపు భక్తి నిమ్ము హృదయమ్మున నిన్నె భజింతునేననన్ 822

గీ. "తత్తథాస్తంచు" వరమిచ్చి దైత్యరాజ!
ధర్మమార్గాన ఆచంద్ర తారకముగ
రాజ్యమేలుము సుప్రజారాజ్యమనఁగ
అంతమందున మోక్షమ్ము నందఁగలవు. 823

మంగళస్నానవిధిని అభ్యంగనమున
జలకమాడించి వస్త్రధారణముఁ గొని. 695

గీ. కనక వస్త్రాంగరాగ సుగంధములను
స్వర్ణమౌక్తిక రత్నభూషాగణమ్ము
రత్నకేయూరమకుట హారములు దెచ్చి
పురుష మోహన శృంగారమూర్తివైన
నీకు ప్రతికర్మ చేసిరి విభుఁడెల్ల
రమ్యగుణసాంద్ర! శ్రీరఘురామచంద్ర! 696

గీ. భరతలక్ష్మణ శత్రుఘ్న వానరేంద్ర
దైత్యరాజేంద్రులెల్ల నుదాత్తభంగి
హారకేయూర మకుట భూషాంబరాది
వస్తువులు కట్టి తొడి పూని వచ్చి నీదు
సన్నిధానంబునందు ప్రసన్నమతిని
సింహపీఠమ్ములందు ఆసీనులైరి. 697

## సీతాదేవికి మంగళ స్నానము చేయించి సఖీజనము అలంకరించుట

సీ. సఖులు సీతకు - కమ్మసంపెంగి నూనెతో
తలయంటి జడలను దువ్వఁగఁ జేసి
కమ్మదంపులు గొల్పు గంధపుపొడితోడ
నలినాక్షి యొడలికి నలుగుపెట్టి
కనకకుంభమ్ముల కమ్మని పన్నీట
జలకమ్ము లార్చి కేశమ్ము లొత్తి
కమ్మని అగరుధూపమ్ముల తడి యార్చి
సురభిళమల్లికాసరుల తురిమి

సీ. హయరాజి హేషలున్ హస్తిఘీంకారముల్
వాద్యఘోషంబు లవ్వారిగాఁగ
పటహభేరీఝంఝాంకృతినాదముల్
దశదిక్కులను బ్రతిధ్వనుల నీన
పౌరజనమ్ము లాబాలగోపాలమ్ము
చేయెత్తి భక్తి జేజేలు పలుక
నర్తకీగణము విన్నాణంబుఁ జూపుచు
అందందు నిలిచి నాట్యమ్ము సేయ

సురగణంబును దిక్పాలవరులు గొలువ
అమరనాథుండు పురమేగు నట్లుగాఁగ
రాజవీధిని సిరగురథము సాగె
రమ్యగుణసాంద్ర! శ్రీరఘురామచంద్ర! 708

చ. సురుచిరవస్త్రభూషలను సుందరులందఱు దాల్చి పౌర గో
పురముల నిల్చి నిన్ వరమహాత్ము, పుష్కరనేత్రు, కామ సుం
దరుని పవిత్రగాత్రుని సుదారగభీరమనోజ్ఞమూర్తి, సుం
దరరుచిరస్మితానను ముదమ్మున గాంచుచు భక్తి మ్రొక్కుచున్
విరులను మౌక్తికాళి కురిపించిరి దోసిలి నెత్తి పై వయిన్. 709

గీ. అట్లు పురమేగి తన అయోధ్యాపురమ్ము
రాజవీథులు గడచి దుర్గమ్ము చేరి
సర్వతోలంకృతమ్ము విశాలమైన
రాజభవనాంగణమ్మున రథము డిగ్గి. 710

భూసురాశీర్వాదముల్ బోరుకొనగ
వాద్యఘోషంబులెల్ల అవ్వారిగాగ
పరిమళముగ్రమ్మ శ్రీకల్ప తరులవిరులు
సురలు గురిసిరి తాము సంస్తుతులతోడ
రమ్యగుణసాంద్ర! శ్రీరఘురామచంద్ర! 717

సీ. సౌమిత్రి గురుభక్తి స్వర్ణదండాంచిత
 ధవళపు ఛాతపత్రంబు పట్టి
భరతశత్రుఘ్న సోదరులు దాపిరువంక
 విమలంపు ఆలవట్టములు పట్టి
వానరేంద్రుఁడు దైత్యవల్లభుండిరువెస
 మణిదండధవళచామరలు పట్టి
అనిలాత్మజాతుండు వినతుఁడై త్వత్పాద
 పద్మంబు లమలసద్భక్తి పట్టి
కవితభక్తిని అందఱ గొలువుచుండ
దివ్యమణిరత్నకాంతిదేదీప్యమాన
రత్నపీఠిని జానకీరమణితోడ
కొలువు దీర్చిన నిను రామ! గొలువ రాతె
గిరిజతోఁగూడ కైలాసగిరివిభుండు
దశదిగీశ్వరబృంద బృందారకులును
రమ్యగుణసాంద్ర! శ్రీరఘురామచంద్ర! 718

## నర్తకీమణుల – నృత్యములు

ఉ. పూతవనిండ తీవలను బోలిన కోమలదేహవల్లరీ
జాతసుగంధముల్ దశదిశల్ వెస ఘుంఘుమవ్యాప్తిఁజెంద, ఆ
త్యాతత ధిక్ తళాంగ్ తధిగిణాయతధిమ్ ధిమినాదవద్ధతిన్
చేతమెలర్ప నృత్యములు చేసిరి తత్సురనర్తకీమణుల్. 719

క. చిరచిర చిరచిర చిరుగుచు
మెఱపుల యొఱపులను మించు మేనుల్ఁదిగిచై
గరగరికల అలవట్టువ
తెరవల నాట్యమ్ములెసఁగె తియ్యమెలర్పన్. 720

అవనిజాతను జేర్చి వామాంకసీమ
మించుకాంతుల భాసించు మేఘమట్లు
దివ్యతేజో విశేషసందీప్తినంది
రత్నసింహాసనమ్ము శ్రీరామునిన్ను
నీరజాననుఁ దిట్లు వర్ణించెఁ గీర్తి. 721

## అచ్చరముచ్చెకంటుల - నాట్యములు

క. కలకలకణకింకిణులును
చరణమ్ముల నూపురముల ఝణఝణరవముల్
మురజమ్ముల ధణధణలును
సరిగమపదనిసలరవము సరిసరితూగన్. 722

క. అచ్చరలేమలు తమివిరి
విచ్చిన ఆ నెమ్మొగముల విన్నాణమ్ముల్
అచ్చువడ మెచ్చ సభ్యులు
ముచ్చటగా వివిధ నాట్యములు సల్పిరటన్. 723

సీ. వాగ్వైణిక తుంబుర నారదులును
తాన గానమ్ముచేసిరి పిఱపిఱ
అప్సరఃకాంతలెల్ల నాట్యంబుసేయ
పాడినారలు గంధర్వ భామినులును

పాలనము చేసి తుదిని మత్పదము గందు
ననుచు వానిని ప్రీతిమై ననిపితీవు
రమ్యగుణసాంద్ర! శ్రీరఘురామచంద్ర! 746

## హనుమంతునకు వరదానము

గీ. అనిలనందను గనుగొని "హనుమ నీకు
వాంఛితం బేదియైన ఆ వరమునిత్తు
వేడుకొమ్మన పావని వినయమెసఁగ
విభుని సుమధుర నామ మీ విశ్వమందు
ఎంత కాలము వెలయునో అంతదనుక
నాదు తనువుండ వరమిమ్ము నళిననేత్ర!
అమృతమధురమ్ము నీదు నామామృతమ్ము
తనివిదీరగఁ గ్రోలుచు తనియువాఁడ. 747

గీ. అనిన ముదమంది నీవు "తథాస్తు" హనుమ!
అనుచు వరమిచ్చి మందస్మితాననమున
పవననందన! కావికల్పమ్మునందు
బ్రహ్మపదవిని గొంటు మవశ్యమనిన
స్రష్టనేనైన ప్రభు! నాదు సృష్టియందు
రామభక్తుల సృష్టింతు రాఘవేంద్ర! 748

గీ. అనుచు పలియింప ఆనందమంది నీవు
హనుమ! నా సన్నిధానంబునందు నీవు
సర్వదా యుండు మనుచు ప్రసన్నమతిని
పల్కితివి గాదె ఆతని భక్తి మెచ్చి
రమ్యగుణసాంద్ర! శ్రీరఘురామచంద్ర! 749

# సుందరకాండము

## తప్పొప్పుల పట్టిక

| పుట | పద్యము | పాదము | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 27 | 112 | 4 | సుది | సుంది |
| 29 | 123 | 3 | కావితార్థ | కామితార్థ |
| 31 | 135 | 2 | రెదు | రెందు |
| 35 | 152 | 3 | రాగలదు | రాగలందు |
| 38 | 171 | 2 | పంగర్త | పంకగర్త |
| ,, | ,, | 3 | దళకదు | దళకందు |
| ,, | 173 | 3 | యానీత | యూనీత |
| 39 | 176 | 4 | తనుపున | తనువును |
| 43 | 196 | 4 | శ్రీర వీరు | శ్రీరఘువీరు |
| 49 | 225 | 4 | అనుచు | అంచు |
| 56 | 258 | 2 | సిగ్గుగెంది | సిగ్గుచెంది |
| 58 | 268 | 2 | హానుమ | హనుమా ! |
| 61 | 286 | | ప్రేముడి | ప్రేముడి |
| ,, | 287 | 4 | దక్షింప | రక్షింప |
| 71 | హెడ్డింగ్ | 2 | రావణుద్దేశించి | రావణునుద్దేశించి |

# యుద్ధకాండము

| పుట | పద్యము | పాదము | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 98 | 36 | 3 | అహ్వానంద్రు | అహ్వానరేంద్రు |
| ,, | 37 | 2 | దనబు | దనంబు |
| 101 | 53 | 3 | పరపర | పరంపర |
| 111 | 99 | 3 | రెద | రెండ |
| 111 | 101 | 1 | వసు | వస్తు |
| 113 | 111 | 2 | పంన | పంచ |
| 120 | 139 | 4 | కొదల | కొందల |
| 121 | 142 | 5 | సుది | సుంది |

తప్పొప్పుల పట్టిక

| | | | | |
|---|---|---|---|---|
| 199 | 491 | 1 | పచ్చితోడ | పచ్చిసతోడ |
| 200 | 497 | 4 | పెనగిగ దిల | పెనగి గదం |
| 203 | 511 | 4 | ఉపదేసము | ఉపదేశము |
| 206 | 526 | 1 | గంపమొంతగ | కంపమొందగ |
| 212 | 554 | 2 | మోంప | మాంప |
| 213 | 559 | 4 | వెనఁజేసి | వెసఁజేసి |
| 215 | 570 | 4 | వెన | వెస |
| 218 | 5 8 | 4 | లక్ష్మినిన్ | లక్ష్మికిన్ |
| 223 | 597 | 3 | హెవ | హెచు |
| ,, | ,, | 4 | కిల | కిరి |
| 225 | 605 | 2 | పండక | పండిగ |
| ,, | దండకము | 3 | మాన | మాస |
| 229 | 614 | 3 | శంకరుచేగ | శంకరుండేగ |
| 231 | 620 | 1 | పిరదిక్కంగ | పిరిలక్కంగ |
| ,, | 621 | 5 | వాతిక | వారిగి |
| 233 | 628 | 3 | దారగణ | దారణగణ |
| 236 | 645 | 3 | స్వాగతము జను | స్వాగతము సీమ జనక |
| 237 | 652 | 4 | అరను | అతఁడు |
| 238 | 655 | 2 | కేమిమై | కేమియై |
| 240 | 665 | 5 | సేమితు | సేమిత్తు |
| 241 | 669 | 1 | మాతలతోమ | మాతలు అమహా |
| 242 | 671 | 4 | వేదం | మేదం |
| ,, | 672 | 3 | మించె | మించ |
| 243 | 673 | 4 | కరమడుగైన | కరమరుదైన |
| 244 | 677 | 5 | భూమికెన్ | భూమికిన్ |
| ,, | 679 | 1 | హెరుతనయు | హరుదనయు |
| 246 | 688 | 3 | నగమొగమ్ము | నగుమొగమ్ము |
| ,, | ,, | 3 | గండిపుత్ర | గండిని పుత్ర ! |

